క్లుప్తంగా

పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి



రుద్రూర్: పరిసరాలతోపాటు వ్యక్తిగత శుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వైద్యాధికారిణి ఆయేషా సిద్దిఖా అన్నారు. రుద్రూర్‌లోని బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం వైద్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించి దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. హెచ్ఎం సంధ్యా రాణి, ఆరోగ్య విస్తరణ అధికారి రాజేందర్, హెల్త్ సూపర్ వైజర్‌లు రవి, సుమతి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నూతన భవనం నిర్మించండి



బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పాత భవనంలో కొనసాగుతున్న మధుమలాంచ జూనియర్ కళాశాల కోసం నూతన భవనం నిర్మించాలని ఏబీవీపీ బోధన్‌శాఖ ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం బోధన్ ఆర్డీవో అంబదాస్ రాజేశ్వర్‌కు వారు వినతిపత్రం అందజేశారు. పలుమార్లు కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఉన్నతాధికారులకు, ప్రజా ప్రతినిధులకు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని వారు వాపోయారు. భవనం నిర్మించకుంటే దశల వారిగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

పోడు రైతులకు వెంటనే పట్టాలు ఇవ్వాలి



వర్ని: చందూర్ మండలంలో పోడు భూముల్లో వ్యవసాయం చేసుకుంటున్న రైతులకు పోడు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈమేరకు వారు శనివారం చందూరు తహసీల్దార్ శాంతకుమారికి వినతిపత్రాన్ని అందజేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గిరిజనులకు పట్టాలు ఇచ్చి ఎస్సీ, బీసీ, మైనారిటీ, ఓసీలకు పట్టాలు ఇవ్వకుండా దాటవేశారని పోడు భూముల సాధన కమిటీ కన్వీనర్ నన్నేసాబ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పోడు రైతులందరికీ పట్టాలు ఇవ్వాలని మాండ్ చేశారు. నాయకులు సాయిబాబా, వెంకన్న, సాయిలు, ఎల్లప్ప, హనుమాన్లు, శ్రీను, గంగాధర్ పాల్గొన్నారు.

బకాయి బిల్లులు చెల్లించాలి



నవీపేట: మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని ఎండీఎం అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చక్రపాణి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంఈవో కార్యాలయం ఎదుట శనివారం ఆయన మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏజెన్సీ నిర్వాహకులకు ప్రభుత్వమే కోడిగుడ్లు, రాగిజావా, నిత్యావసర వస్తువులను సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంఈవో గణేష్‌రావ్‌కు అందజేశారు. ఎండీఎం అసోసియేషన్ మండల నాయకులు గంగామణి, నరేష్, శ్రీనివాస్, మంజుల, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సహకార దినోత్సవం



సాలూరలో..



ఎడపల్లిలో..



ఆలూర్ సహకార సంఘంలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సొసైటీ చైర్మన్ తంబూరి శ్రీనివాస్, డైరెక్టర్లు

పెర్కిట్(ఆర్మూర్)/బోధన్/ఎడపల్లి(బోధన్)/వర్ని/బాల్కొండ/మోర్తాడ్: ఆర్మూర్ బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నియోజకవర్గాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో(సొసైటీలు) చైర్మన్లు ఏడురంగుల సహకార సంఘ జెండాలను ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్‌తోపాటు సొసైటీ డైరెక్టర్లు జెండా వందనం చేశారు. ఈసందర్భంగా సాలూరలో చైర్మన్ అల్లె జనార్దన్ మాట్లాడుతూ.. ఐక్య రాజ్య సమితి, యునైటెడ్ నేషన్స్ కమిటీ ఫర్ ప్రమోషన్ అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కో-ఆపరేటివ్స్ కలిసి 1995లో ఏర్పాటు చేసిన అంతర్జాతీయ సహకార సమితి నిర్ణయం మేరకు సహకార దినోత్సవాన్ని జరుపుకుటున్నామని తెలిపారు. ప్రతి ఏటా జూలై నెల మొదటి శనివారం అంతర్జాతీయ సహకార దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులు, సభ్యులకు బహుళ ప్రయోజనలు ఉన్నాయని, రైతులకు మెరుగైన సేవలందించే అవకాశం ఉన్న దృష్ట్యా, సహకార సంఘాల బలోపేతానికి రైతులు సహకరించాలని కోరారు. ఆయా సంఘాల ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



రెంజర్ల గ్రామంలో..



తాళ్లరాంపూర్‌లో..



మోర్తాడ్‌లో..



వర్ని మండల కేంద్రంలో..

శ్యామాప్రసాద్ ముఖర్జీకి ఘన నివాళి



ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నివాళులు అర్పిస్తున్న బీజేపీ నాయకులు



రుద్రూర్‌లో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్/ఎడపల్లి(బోధన్)/నవీపేట: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో శనివారం భారతీయ జన సంఘ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా మండలాలు, గ్రామాల్లో ముఖర్జీ చిత్రపటానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ అధిష్టానం పిలుపు మేరకు 'ఏక్ పేడ్ మాకే నామ్' కార్యక్రమంలో భాగంగా బీజేపీ నేతలు మొక్కలు నాటారు. నాయకులు జీవీ నర్సింహారెడ్డి, కొలిగట గంగాధర్, యామాద్రిభాస్కర్, ద్యాగ ఉదయ్, జెస్సు అనిల్, పుప్పాల గిరి, నూతుల శ్రీనివాస్, పోల్కం వేణు, దుగ్గి విజయ్, గుడుగుట్ల శ్రీనివాస్, ఆలపాటి హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి గజేందర్, సాయినాథ్, రామ్‌రాజు, పార్వతి మురళి, నాగరాజ కుమారి, ప్రకాష్ పటేల్, గంగాధర్ బస్వంత్, పవన్, కిరణ్, అశోక్, మక్కన్న, గజపతి, నాగం సాయిలు, గంగూబాయి, సునీల్, సవిత, సుధాకర్, అరుణ్, సాయిలు, పిల్లి శ్రీకాంత్, రామకృష్ణ, రాజేందర్‌గౌడ్, మైసరాధ, రాజశేఖర్ పాల్గొన్నారు.





ఎడపల్లిలో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు.. నవీపేటలో..

స్ఫూర్తి ప్రదాత బాబూ జగ్జీవన్‌రామ్





బోధన్‌లో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు.. ఆర్మూర్‌లో..

బోధన్‌టౌన్(బోధన్): దళితుల కోసం అహర్నిషలు పోరాడి, వారి హక్కుల సాధనకు కృషి చేసిన స్ఫూర్తి ప్రదాత బాబూ జగ్జీవన్‌రామ్ అని ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ డల్లా సురేష్ అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్‌రాం వర్థంతి సందర్భంగా పట్టణంలోని శక్కర్‌నగర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి ఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సేవలను కొనియాడారు. నాయకులు భూమయ్య, సాయిలు, చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోషెట్టి, శంకర్, లక్ష్మణ్, దప్పు చంద్రయ్య పాల్గొన్నారు.

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. ఆయన సేవలను కొనియాడారు.

వర్ని(చందూర్): మండల కేంద్రంలోని మహారాజుల కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కాలనీవాసులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. చందూర్ మాజీ ఎంపీపీ లావణ్య రామ్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ అశోక్, కార్యదర్శి సాయిలు, శివ, కిరణ్ పాల్గొన్నారు.



చందూర్‌లో..

జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి



ఆర్మూర్ పట్టణంలో కుక్కకు వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్య సిబ్బంది



రాకాసీపేట్‌లో..

ఆర్మూర్‌టౌన్: పెంపుడు జంతువుల నుంచి వైరస్‌లు సంక్రమించకుండ కాపాడుకోవడానికి వాటికి వాక్సిన్ వేయించాలని వెటర్నరి ఏరియా ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ మహమ్మద్ జియొద్దీన్ అన్నారు. పట్టణంలోని ఆర్మూర్ ఏరియా వెటర్నరీ ఆస్పత్రిలో శనివారం వరల్డ్ జూనోసిస్ డే సందర్భంగా కుక్కలకు ఉచితంగా రేబీస్ టీకాలు వేశారు. కుక్కలను పెంచుకునే వారు వాక్సిన్ వేయించాలని సూచించారు. పశువైద్య సిబ్బంది మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

బోధన్: పట్టణంలోని రాకాసీపేట్ వెటర్నరి ఆస్పత్రిలో శనివారం పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నిరోధక టీకాలు వేశారు. ఈ సందర్భంగా వెటర్నరి అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్‌కె నజీరుద్దిన్ మాట్లాడుతూ.. జూనోటిక్ వ్యాధుల గూర్చి అవగాహన కల్పించారు. సిబ్బంది పద్మ, భూమేష్, అక్కమ్మ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి



ఆర్టీసీ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న డీసీపీ వెంకటేశ్వర్‌రావు

మాక్లూర్: దొంగతనాల నివారణకు సీసీ కెమెరాలు ఎంతో కీలకం అని, అన్ని కాలనీల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని డీసీపీ వెంకటేశ్వర్ రావు అన్నారు. 3వ డివిజన్ ఆర్టీసీ కాలనీలో కాలనీ అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శనివారం ఏసీపీ రాజావెంకట్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఉత్తర సీఐ సతీష్, మాక్లూర్ ఎస్సై సుధీర్‌రావు, కాలనీ అధ్యక్ష కార్యదర్శులు రోహిత్, సత్యంరెడ్డి, సుమన్, రాజేశ్వర్‌రావు, లక్ష్మి, పుష్ప, పవన్, వేణు, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణకు కృషి చేయాలి



రుద్రూర్ పీహెచ్‌సీ ఆవరణలో మొక్కలు నాటుతున్న ఆస్పత్రి సిబ్బంది



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎంపీడీవో

భీమ్‌గల్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంపీడీవో సంతోష్ కుమార్ పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా పల్లికొండ, బడా భీమ్‌గల్ గ్రామాల్లోని మహిళా సంఘ సభ్యులకు శనివారం ఎంపీడీవో సంతోష్ కుమార్ మొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని, మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు.

రుద్రూర్: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆస్పత్రి సిబ్బంది మొక్కలు నాటారు. మండల ఆరోగ్య విస్తరణ అధికారి రాజేందర్, పీహెచ్‌సీ స్టాఫ్ నర్స్ రాబస్‌బీ, హెల్త్ సూపర్ వైజర్ సుమతి, ట్యాబ్ టెక్నీషియన్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం..

■ నేడు కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు



బాల్కొండ: పోచంపాడ్ లోని కోదండ రామాలయం ఆదివారంతో 55వసంతాలు పూర్తిచేసుకోనున్న సందర్భంగా నేడు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో 1970లో ఆషాఢ శుద్ధ విదియ రోజున సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ప్రతిష్ఠించారన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

ధరణి సమస్యల పరిష్కారానికి సీఎం కృషి

- జిల్లాలో 42వేల దరఖాస్తులు క్లియర్
- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ఖలీల్‌వాడి: మాజీ సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన ధరణితోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ధరణి సమస్యలను పరిష్కరించడానికి సీఎం రేవంత్ కృషి చేస్తున్నారని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి నేతృత్వంలో అధికారులకు రైతుల ధరణి సమస్యలు పరిష్కరించాలని ఆదేశాలు ఇవ్వడంతో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. జిల్లాలో 52వేలకి పైగా ధరణి అప్లికేషన్లు వచ్చాయని, ఇప్పటి వరకు 42 వేల వరకు క్లియర్ చేసినట్లు చెప్పారు. 15 రోజులలోనే అధికారులు ధరణి సమస్యలకు పరిష్కారం చేశారన్నారు. ధరణి భూసమస్యలు ఉంటే అధికారులు ఫీల్డ్ పైకి వెళ్లి సర్వే చేసి రైతుల సమస్యను పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో మొత్తంగా 4810 అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయని, వీటిని వారంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. సమస్య పరిష్కారం తర్వాత రైతులకు మేసేజ్‌లు, ఫోన్ ద్వారా సమాచారం అందుతుందని, రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేదన్నారు. రాష్ట్రంలోనే జిల్లాలో ఎక్కువగా ధరణి సమస్యలు పరిష్కారం చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బీన్ హందాన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, పీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్ రెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

బురద రోడ్లపై వెళ్లేదెలా?



బురదమయంగా మారిన నడ్కుడ రోడ్డు

దొంకేశ్వర్(ఆర్మూర్): మండలంలోని నూత్‌పల్లి నుంచి జీజీ నడ్కుడకు వెళ్లే రోడ్డు బురదమయంగా మారింది. ఇటీవల కల్వర్టు పనులను పూర్తి చేసిన కాంట్రాక్టర్ మొరం వేసి వదిలేశాడు. దీంతో వర్షాలకు దర్గా క్రాసింగ్ రోడ్డు దగ్గర బురద ఏర్పడటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. అలాగే నూత్‌పల్లి ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలకు వెళ్లే దారి సైతం బురదమయంగా మారింది. దీంతో విద్యార్థులు పాఠశాలలకు వెళ్లలేని లేని పరిస్థితి ఏర్పడింది. మరోపక్క వర్షపు నీరు గుంతల్లో నిలవడం వలన దోమలకు నిలయంగా మారాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి బురదమయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



నూత్‌పల్లి ప్రభుత్వ పాఠశాల సమీపంలో..

హాస్టల్‌లో వైద్య శిబిరం

వేల్పూర్: వేల్పూర్ హాస్టల్‌లో శనివారం వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి శరత్‌చంద్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వార్డెన్ భోజేందర్, విద్యార్థులు పాల్గొన్నారు.

కందకుర్తిలో..

రెంజల్(బోధన్): మండలంలోని కందకుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రెంజల్ ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఎంఎల్‌హెచ్‌పీ ఉజుమా రోగులను పరీక్షించి మందులను అందించారు. మండల విస్తరణ అధికారులు శ్రావణ్‌కుమార్, రవీందర్, ఆరోగ్య కార్యకర్తలు జానకి, రాణీ, రామక్రిష్ణ, చిన్నయ్యలతో పాటు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సినిమాలు తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 -	డెస్పి కెబుల్ మీ4 (తెలుగు) - 11.40, 2.00, 4.20, 6.40, 9.00
స్క్రీన్-2 -	కల్కి ఏడీ-2898 (3డీ తెలుగు) - 10.45, 2.30, 6.15, 10.00
స్క్రీన్-3 -	కల్కి ఏడీ-2898 (తెలుగు) - 10.00, 1.45, 5.30, 9.15
స్క్రీన్-4 -	కల్కి-2898 (తెలుగు) - 11.30, 3.15, 7.00, 10.45

సంక్షిప్తం

మాజీ ప్రజాప్రతినిధులకు సన్మానం



బాల్కొండ: ముప్కాల్ తాజా మాజీ ఎంపీపీ సామపద్మ, ఎంపీటీసీ నాయకుడు పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ, కోఆప్షన్ సభ్యుడు మనీరొద్దీన్‌లకు శనివారం ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. సభ్యులు గంగాధర్, రాజుకుమట గోపినాథ్, పుష్పనాథ్‌రెడ్డి, జక్కుల ప్రవీణ్, సంజీవ్ థామస్ పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు..

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండలం దేగాం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు రాజేశ్వర్, విమలను హెచ్ఎం మోహన్ ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. అలాగే బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులకు, ట్రిపుల్ ఐటికి ఎంపికైన విద్యార్థిని మధుప్రియను సన్మానించారు. సుమలత, యాదగిరి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

నవీపేట: మండలంలోని నారాయణ్‌పూర్ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు రచ్చ మురళి, అశోక్‌లు బదిలీపై వెళ్లగా గ్రామస్తులు శనివారం సన్మానించారు. మాజీ సర్పంచ్ గొంటి లత, మాజీ ఎంపీటీసీ బట్టురాణి, నాయకులు లక్ష్మన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్‌ఐటీకి ఎంపికైన విద్యార్థులకు..



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు భవజ్ఞ, రష్మిత, శరణ్య, సవిత, దేవానంద్, సదానంద్, చాముండేశ్వరి, సంజన, దీక్షిత, అర్చన, కావ్యశ్రీ, మధు ఇటీవల బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికయ్యారు. శనివారం సదరు విద్యార్థులకు హెచ్ఎం నరేందర్ అధ్యక్షతన సన్మానం చేశారు. మాజీ సర్పంచ్ సంతోష్ రెడ్డి, క్లోం మోహన్ రెడ్డి, దుమ్మాజి శ్రీనివాస్, రాజన్న, నాయకులు పాల్గొన్నారు.



వేల్పూర్: బాసర ట్రిపుల్ ఐటికి ఎంపికైన వేల్పూర్ మండలం రామన్నపేట్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులను శనివారంసన్మానించారు. మురహరి, గంగాధర్, శివాజి పాల్గొన్నారు.

బీఆర్ రన్నర్ ఫౌండేషన్ సభ్యులకు..

మాక్లూర్: మండల కేంద్రంలోని కేజీబీవీలో బీఆర్ రన్నర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సుమారు రూ.3లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. దీంతో శనివారం ప్రత్యేక అధికారిణి సిహెచ్ ప్రగతి సమావేశం ఏర్పాటు చేసి బీఆర్ రన్నర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె సతీష్, సభ్యులను సన్మానించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బుక్స్ పంపిణీ

నందిపేట: మండలంలోని చీంరాజ్‌పల్లి ప్రాథమి పాఠశాల విద్యార్థులకు శనివారం శ్రీరామ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు బుక్స్, పెన్నులు, పేన్సిల్స్ అందజేశారు. హెచ్ఎంలు, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

